# 4. సహజ ఉద్భిజ్జ సంపద




1. మనదేశంలో అడవులచే ఆక్రమించబడిన భూవిస్తీర్ణం శాతం **20.55 శాతం. (6,75,538 చ.కి.మీ.)**
2. ఆవరణ సమతౌల్యం కాపాడటానికి దేశంలో అడవులు 33 శాతం ఉండాలి.
3. అటవీభూమి అత్యధికంగా గల రాష్ట్రం **మధ్యప్రదేశ్.(77,265 చ. కి. మీ.)**
4. భారతదేశములో అడవులు అత్యల్పంగా గల రాష్ట్రము **హర్యానా.(1,754 చ. కి. మీ.)**
5. రాష్ట్ర వైశాల్యంలో అధికభాగం అడవులు గల రాష్ట్రం **అరుణాచల ప్రదేశ్.(62.1%)**
6. రాష్ట్ర వైశాల్యంలో తక్కువ భాగం అడవులు గల రాష్ట్రం **హర్యానా.(3.8%)**
7. పోటు పాటులకు గురయ్యే ఉప్పునీటి, మంచి నీటి తీర ప్రాంతాలలో **సుందర / మడ అడవులు** ఉన్నాయి.
8. మడ అడవులకు గల మరొక పేరు సుందర వనాలు (సుందరి వృక్షాలు)
9. **సుందరి** వృక్షాలు పేరు మీదనే సుందరవనాలు అనే పేరు వచ్చింది.
10. సుందరవనాలు గల రాష్ట్రం **పశ్చిమ బెంగాల్.**
11. **చందనము, మంచి గంధం, రోజ్‌వుడ్** కర్ణాటక అడవులలో కలవు.
12. **ఉష్ణమండల ముళ్ళజాతి** అడవులు పశ్చిమకనుమలలో కలవు.
13. రైల్వే స్లీపర్ల తయారీకి ఉపయోగపడే అడవులు **ఆల్పైన్** అడవులు.
14. **ఆల్పైన్** వృక్షాలు హిమాలయా పర్వత ప్రాంతాలలో కలవు.
15. పైన్ చెట్లు పెరిగే ప్రాంతం **హిమాలయాలు.**
16. ఉష్ణ మండల ముళ్ళజాతి అడవులు **రాజస్థాన్** లో కలవు.
17. ఆర్థిక పరంగా అత్యంత విలువైన అడవులు **ఉష్ణమండల శుష్క ఆకురాల్చు** అడవులు.
18. బీడీల తయారీకి ఉపయోగించే ఆకు **కెందు ఆకు.**
19. సహజ రబ్బరు వృక్షాలు పెంపకం **కేరళ** రాష్ట్రంలో ఎక్కువగా వుంది.
20. అటవీ ఆధార పరిశ్రమలు **అగ్గిపెట్టెలు, కాగితం పరిశ్రమ, క్రీడా పరికరాలు, లక్క పరిశ్రమ, తేనె పరిశ్రమ.**
21. భారత అటవీ ప్రాంత సగటు కంటే ఎక్కువగా గల రాష్ట్రాలు 13.
22. మంచిగంధం, టేకు చెట్లు పెరిగే అడవులు **ఉష్ణ మండల తేమతో కూడిన ఆకురాల్చు అడవులు.**
23. నావలు, పేపరు(న్యూస్ ప్రింట్) తయారీకి ఉపయోగపడే వృక్షం **మడ లేక తిళ్ళ వృక్షం.**
24. **NRSA** అనగా National Remote Sensing Agency.
25. జాతీయ అటవీ విధానాన్ని 1952వ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు.










## ప్రశ్నలు– జవాబులు.

**1. అటవీ ఆధార పరిశ్రమలను కొన్నింటిని పేర్కొనుము?**

**జ. అటవీ ఆధార పరిశ్రమలు**

1. కాగితం పరిశ్రమ.
2. బీడీల పరిశ్రమ.
3. క్రీడా వస్తువుల పరిశ్రమ.
4. సబ్బుల పరిశ్రమ
5. రబ్బరు పరిశ్రమ.
6. అగ్గిపెట్టెల పరిశ్రమ.
7. ఔషధాల పరిశ్రమ.
8. లక్క, కలప పరిశ్రమ.
9. తేనె పరిశ్రమ
10. ప్లైవుడ్ పరిశ్రమ.
















K. S. BOOKS BY K. SURESH - 9441775926

**2. ఆకురాల్చు అడవులలో లభించే విలువైన ఉత్పత్తులను పేర్కొనుము?**

**జ. ఆకురాల్చు అడవులలో లభించే విలువైన ఉత్పత్తులు**

1. గుగ్గిలం.
2. రోజ్‌వుడ్.
3. ఖైర్
4. టేకు.
5. ఎబోనీ.
6. లక్క
7. మంచిగంధం.
8. షీషమ్
9. రబ్బరు
10. జిగుర్లు
11. మహువా
12. రెజిన్లు



కెందు ఆకు – బీడీల తయారీలో ఉపయోగిస్తారు

**3. భారతదేశంలో అడవులను అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకత ఏమిటి?**

జ. 1. పరిశ్రమలకు అవసరమైన ముడి సరుకులను అందించుటకు.
2. వాతావరణ కాలుష్యాన్ని నివారించుటకు.
3. వర్షపాతాన్ని పెంచి నీటి కొరతను తగ్గించుటకు.
4. వ్యవసాయ పనిముట్లు తయారుచేయుటకు.
5. వాణిజ్య విలువగల కలప ఉత్పత్తులను పొందుటకు.

భారతదేశంలో అడవులను అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకత కలదు.



రబ్బరు వృక్షాలు

**4. అడవుల విస్తరణ మరియు వాటి ఆర్థిక ప్రాధాన్యతను వివరింపుము?**

**అడవుల విస్తరణ:**

1. భారతదేశంలో 680 లక్షల హెక్టార్ల అటవీ భూమి వుంది.
2. ఇది భారత విస్తీర్ణంలో 20.55 శాతం.
3. విస్తీర్ణపరంగా అడవులు మధ్యప్రదేశ్ లో ఎక్కువగా కలవు.
4. విస్తీర్ణపరంగా అడవులు హర్యానాలో తక్కువగా కలవు.
5. వైశాల్యపరంగా అరుణాచల్ ప్రదేశ్‌లో అడవులు ఎక్కువగా కలవు.
6. వైశాల్యపరంగా కూడా హర్యానాలో అడవులు తక్కువగా కలవు.



వంత చెరకు



ఉష్ణ మండల తేమతో కూడిన ఆకురాల్చు అడవులు

**ఆర్థిక ప్రాధాన్యత:**

1. **జాతీయ సంపద:**
   విలువైన కలప, కొయ్య సామాగ్రి, వంట చెరుకు రూపంలో అడవులు ఆదాయాన్ని అందిస్తున్నాయి.
2. **గృహావసరాలు:**
   గృహ నిర్మాణం, వ్యవసాయం, పరిశ్రమలు, రవాణా మొదలగు రంగాలకు కావలసిన కలపను అడవులు అందిస్తున్నాయి.
3. **పరిశ్రమలకు ముడి పదార్థాలు:**
   పరిశ్రమలకు కావలసిన లక్క, రబ్బరు, జిగురు, పెదురులను అందిస్తున్నాయి.
4. **పశుగ్రాసం :**
   పశువులకు కావలసిన ఆహారం, గడ్డి లభిస్తున్నది.
5. **వాణిజ్యఉత్పత్తులు:**
   రోజ్‌వుడ్, మంచిగంధం, కలప, కర్రగుజ్జు వంటి విలువైన ఉత్పత్తులను అందిస్తాయి.
6. **ఔషధ పరిశ్రమ:**
   అడవులలో లభించే ఔషధాల వలన ఔషధపరిశ్రమ అభివృద్ధి చెందుతున్నది.
7. **విదేశీమారక ద్రవ్యం :**
   అటవీ ఉత్పత్తుల ఎగుమతి ద్వారా విదేశీమారక ద్రవ్యం లభిస్తున్నది.



గుగ్గిలం



బీడీల తయారీ



అగ్గి పెట్టెల పరిశ్రమ



తేనె




సబ్బులు



కాగితం పరిశ్రమ



గృహోపకరణాలు



ఔషదాలు



లక్క



ప్లై వుడ్

K. S. BOOKS BY K. SURESH - 9441775926